www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
05.10.2024
సంపుటి:2 సంచిక:345

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

# జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు వద్దు



- జర్నలిస్టుల భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలి
- సుప్రీంకోర్టు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసినంత మాత్రాన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని సుప్రీంకోర్టు శుక్రవారంనాడు అభిప్రాయపడింది. ప్రజాస్వామ్య దేశాల్లో జర్నలిస్టుల భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణ ప్రకారం జర్నలిస్టుల

..మిగతా 2 లో



# మూసీ ప్రక్షాళన కోసం బీఆర్ఎస్ వెయ్యి కోట్ల రుణం

- ఇప్పుడేమో రెచ్చగొట్టేలా కామెంట్లు
- రాష్ట్ర ప్రగతికి అడ్డం పడొద్దు
- ప్రతిపక్ష పార్టీది ద్వంద్వ నీతి
- రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చేయబోతున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మూసీని ప్రక్షాళన చేస్తమని జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రాజకీయాలు తగదని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో.. హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024" కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. స్థిరమైన మౌళిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని.. గత పదేండ్ల తెలంగాణ

..మిగతా 2 లో





## రాహుల్ ఇంటి ముందు

# ధర్నా చేస్తా

- రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే
- రైతు బంధు ఇవ్వాల్సిందే
- వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ చెప్పిన హామీలు నెరవేర్చాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- తొర్రూరు రైతు ధర్నాకు సంఘీభావం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దసరా పండుగలోపు రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. అవసరమైతే దసరా పండుగ తర్వాత ఢిల్లీకి పోయి రాహుల్ గాంధీ ఇంటి ముందు కూడా ధర్నా చేస్తాం. వరంగల్ డిక్లరేషన్‌లో మాటిచ్చిన ప్రకారం.. రుణమాఫీ చేస్తావా.. చెయ్యవా.. అని రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి మీకు రుణమాఫీ చేయిస్తాను. విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. మీరు ధైర్యంగా ఉండండి అని రైతులకు హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం మాటలు నమ్మి రూ. 2 లక్షలపైన అప్పు కడితే రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు చేస్తావ్. నీకు చెవులు, కళ్ళు ఉంటే చేయ్. రైతుల మీద మిత్తి పడుతున్నది. నువ్వు మాఫీ చెయ్యకుంటే పరిస్థితి ఏం కావాలి..? రెండు లక్షల రుణమాఫీ కాలేదని మహబూబాబాద్‌లో రవి ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లాకు చెందిన సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రేవంత్ రెడ్డి కనిపించడం లేదా..? రైతుల కన్నీళ్లు చూస్తే రాతి గుండెలు కూడా కరుగుతాయి కానీ రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

..మిగతా 2 లో



# స్కిల్ యూనివర్సిటీ బోర్డు తరహాలో స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు

- 2036 ఒలింపిక్స్ దృష్టిలో ఉంచుకుని క్రీడా పాలసీ సిద్ధం చేయాలి
- సీఎం రేవంత్

..మిగతా 2 లో

## నా ఫామ్ హౌస్ అక్రమం

# అయితే కూల్చేయండి

- కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొనే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటా
- ఇందిరా గాంధీ హయాంలోనే కాంగ్రెస్ కోసం పనిచేశా
- నా వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు రావడం ఇష్టం లేదు
- ఓ కాంగ్రెస్ ముఖ్యమంత్రికి నా గురించి చెప్పకోవాల్సి రావడం బాధగా ఉంది
- నా సొంత ఖర్చుతో ఫామ్ హౌస్ కుల్చుకుంటా
- రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కేవీపీ ఫామ్ హౌస్ ను కూల్చొద్దా? అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో హాట్ టాపిక్ అయ్యాయి. ఇతర నేతల గురించి రేవంత్ చెప్పినా... కేవీపీ మాత్రం స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేత. దీంతో ఆయన ఆవేదనా పూర్వకంగా స్పందించారు. తన వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు రావడం



..మిగతా 2 లో

# ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

## 30 మంది నక్సలైట్లు హతం

- పక్కా సమాచారంతో ఎటాక్
- నక్సలైట్ల రహస్య స్థావరంపై దాడి



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఛత్తీస్ గఢ్ లోని బస్తర్ డివిజన్ లో నక్సల్స్‌ను పోలీసు బలగాలు చావు దెబ్బకొట్టాయి. శుక్రవారం నారాయణపూర్, బీజాపూర్ పోలీసులు నక్సలైట్లపై విరుచుకుపడ్డారు. ఎదురుకాల్పుల్లో 30 మంది నక్సలైట్లను హతమార్చారు. ఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఏకే-47, ఎస్ ఎల్ ఆర్ వంటి ఆటోమేటిక్ ఆయుధాలతో పాటు భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నారన్న సమాచారం అందుకున్న స్థానిక పోలీసు

..మిగతా 2 లో




# ఇద్దరు బాలికలపై ఐదుగురు లైంగికదాడి

- జనగామ జిల్లాలో ఘటన
- మహిళలకు భద్రత ఇదేనా అంటూ బీఆర్ఎస్ ఫైర్

..మిగతా 2 లో

## 2047 నాటికి అభివృద్ధి చెందిన

# దేశంగా భారత్


- పెట్టుబడులకు భారత్ స్వర్గధామం
- ప్రపంచ దేశాలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనం
- అనిశ్చితి వేళ పెట్టుబడులకు భారత్ స్వీట్ స్పాట్
- మొబైల్ ఫోన్ల తయారీలో రెండో స్థానంలో భారత్
- ప్రధాని నరేంద్ర మోదీ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నా భారత్ 7 శాతం వృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని పెట్టుబడిదారులు భావిస్తున్నారని చెప్పారు. ఈ అనిశ్చితి వేళ పెట్టుబడులకు భారత్ స్వీట్ స్పాట్‌గా మారిందని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథాన్ని కొనసాగించే దిశగా పరివర్తన మార్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. కౌటిల్య ఆర్థిక సదస్సులో ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే వ్యవస్థీకృత సంస్కరణలు అవసరం అని అభిప్రాయపడ్డారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగాలు, నైపుణ్యం, సుస్థిరాభివృద్ధి, వేగవంతమైన విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. భౌగోళిక అత్యవసర

..మిగతా 2 లో



# ఏపీ సర్కారుకు షాక్

- లడ్డూ వివాదంపై స్వతంత్ర కమిటీ
- సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఎంక్వైరీ
- వాడీ వేడిగా వాదనలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టులో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించింది. ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని సూచించింది. ఇద్దరు ప్రస్తుతం వేసిన సిట్ నుంచి సభ్యులుగా ఉంటారు. ఇంకో ఇద్దరు

..మిగతా 2 లో



# జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు వద్దు

**మొదటిపేజీ తరువాయి**

హక్కులకు రక్షణ ఉంటుందని న్యాయమూర్తులు హృషికేష్‌రాయ్, ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ పాలనా విభాగంలో కుల సమీకరణాలకు సంబంధించిన కథనం రాసినందుకు తనపై ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, దానిని కొట్టివేయాలని కోరుతూ యూపీకి చెందిన ఉభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్టు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ సందర్భంగా కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు పంపింది. పిటిషనర్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా మధ్యంతర రక్షణ కల్పిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

# మూసీ ప్రక్షాళన కోసం బీఆర్ఎస్ వెయ్యి కోట్ల రుణం

**మొదటిపేజీ తరువాయి**

విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ.. సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్ కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం భవిష్యత్తు సవాళ్ళను ఎదుర్కొనేందుకు మరియు అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నదని ఆయన వివరించారు. హైదరాబాద్ దశాదిశను మార్చేందుకు మా ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి. అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్.యూ.బీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్ తో కూడుకున్నదని చెప్పిన మంత్రి.. అందుకోసం STPs నిర్మించి మెరుగైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40% జనాభా నివసిస్తుంది.. ఇది 2028 నాటికి 50% దాటే అవకాశం ఉందని.. అందుకు అనుగుణంగా హైదరాబాద్ లో పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో పరిమితమైన ప్రాంతంలో అపరిమితమైన ఫ్లోర్ స్పెస్ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని చెప్పిన మంత్రి అందుకు అనుగుణంగా అగ్ని మాపక వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, మౌళిక వసతులు, సౌకర్యాల కల్పనవంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు, మా మంత్రుల బృందమంతా కలిసి మౌళిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్, ఎఫీషియంట్, ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే, మూసి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, కొత్త విమానాశ్రయాల నిర్మాణం, శాటిలైట్ టౌన్స్ ఏర్పాటు, మెట్రో విస్తరణ, జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ, సికింద్రాబాద్ మరియు ఇతర నగరాల్లో ఎలివేటెడ్ కారిడార్లు, రీజినల్ రింగ్ రోడ్, హైకోర్ట్ భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మరియు ఉస్మానియా నూతన భవన నిర్మాణం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అంతేకాదు, హైకోర్టు భవనంలో పీపీపీ మోడల్ లో పార్కింగ్ నిర్మించే అంశంపై ఆలోచన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్ లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా.. ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యావరణ సుస్థిరతను మెరుగుపరచడమే లక్ష్యంగా.. మా ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్‌తో కలిసి నెట్ జీరో ఎమిషన్స్ లక్ష్యంగా కృషిచేయడంతో పాటు.. యువతను స్కిల్డ్ మ్యాన్ పవర్ గా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పన అనేది రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తుందని.. మేం గతంలో అధికారంలో ఉన్నప్పుడు.. ప్రస్తుతం ఎప్పుడూ.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించారని ఆయన చెప్పారు. ప్రజలు, మరియు వివిధ సంస్థల భాగస్వామ్యంతో.. సమిష్టిగా శ్రమించి తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ కాన్సుల్ జనరల్ (ఛీఫ్ పొలిటికల్ & ఎకానమిక్ సెక్షన్), హైదరాబాద్ ఫ్రాంక్ పి టల్లూటో, ఫోనిక్స్ గ్రూప్ ఛైర్మన్ సురేష్ చుక్కపల్లి, అలార్డ్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పూనమ్ కశ్యప్, రాంబాబు బూరుగు, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ ఇంటి ముందు ధర్నా చేస్తా

**మొదటిపేజీ తరువాయి**

కరోనా సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆపి.. రైతులకు మాత్రం రైతుబంధు ఆపకుండా కేసీఆర్ నిధులు విడుదల చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది రైతు గుండె. అందుకే రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ చేశారు కేసీఆర్. అన్ని పంటలకు బోనస్ అని ఇప్పుడు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతాం. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అన్నడు. పది నెలల్లో ఎన్ని ఇచ్చినవ్. కేసీఆర్ పరీక్షలు పెట్టిన 30,000 ఉద్యోగాలు తప్ప నువ్వు ఇచ్చిందేమీ లేదు. మిగిలిన రెండు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు నింపుతావా..? డీఏలు ఇవ్వక ఉద్యోగులను మోసం చేసిండు. అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేసిండు. రైతులేవరు అధైర్య పడొద్దు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తాం అని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

# స్కిల్ యూనివర్సిటీ బోర్డు తరహాలో స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
గచ్చిబౌలి స్టేడియంలో యంగ్ ఇండియా వ్యాయామ విద్య, క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ కూడా నెలకొల్పనున్నట్లు సీఎం చెప్పారు. సచివాలయంలో క్రీడా పాలసీపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ లోని ప్రధాన స్టేడియాలన్నింటినీ ఒకే హబ్గా తీర్చిదిద్దాలని సీఎం చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ బోర్డు తరహాలో స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పతకాలు సాధించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2036 ఒలింపిక్స్ను దృష్టిలో పెట్టుకొని కొత్త క్రీడా పాలసీని సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, కేశవరావు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# ఇద్దరు బాలికలపై ఐదుగురి లైంగికదాడి

- జనగామ జిల్లాలో ఘటన
- మహిళలకు భద్రత ఇదేనా అంటూ బీఆర్ఎస్ ఫైర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో దారుణం జరిగింది. పునారావాస కేంద్రం నుంచి పారిపోయిన ఇద్దరు బాలికలపై ఐదుగురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో బాలికల కోసం ఓ ప్రైవేట్ సంస్థ పునరావాస కేంద్రం నిర్వహిస్తోంది. జనగామ ప్రాంతానికి చెందిన బాలిక (14) మూడు నెలల నుంచి, మల్కాజిగిరికి చెందిన బాలిక (15) సెప్టెంబర్ 18 నుంచి అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. ఇద్దరికీ తల్లిదండ్రులున్నా వేర్వేరు కారణాలతో అక్కడ చేర్పించారు. అయితే, కేంద్రంలో బాలికల మధ్య స్నేహం కుదిరి అక్కడి నుంచి వెళ్లిపోవాలని పథకం వేశారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 24న కిటికీ నుంచి దూకి పారిపోయారు. విషయం తెలుసుకున్న నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సైదాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు.

**ఇద్దరు బాలికలపై అత్యాచారం**
ఇద్దరు బాలికలు గత నెల 24వ తేదీన రాత్రి 8 గంటలకు జనగామ చేరుకున్నారు. బాలికల్లో ఒకరు బస్టాండ్ సమీపంలో ఉన్న పాన్ షాప్ నిర్వాహకుడు సాయిదీప్ దగ్గర ఫోన్ తీసుకుని తనకు పరిచయమున్న నాగరాజుకు ఫోన్ చేసింది. అతను వచ్చి ఆశ్రయం కల్పిస్తానంటూ తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బస్టాండ్ దగ్గరే ఒంటరిగా ఉన్న మరో బాలికను గమనించిన సాయిదీప్.. ఆశ్రయం కల్పిస్తానని పక్కనే ఉన్న బేకరీకి తీసుకెళ్లాడు. అక్కడ సాయిదీప్, బేకరీ నిర్వాహకుడు రాజు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తాను తీసుకెళ్లిన బాలికను నాగరాజు 25వ తేదీన ఉదయం తీసుకొచ్చి బస్టాండ్ వద్దే వదిలేశాడు.
బాలికల విషయం తెలుసుకున్న సాయిదీప్, రాజుల స్నేహితులు అఖిల్, రోహిత్‌లు హైదరాబాద్ తీసుకెళ్తామంటూ.. కారులో వేర్వేరు ప్రాంతాల్లో తిప్పుతూ లైంగిక దాడికి పాల్పడి తిరిగి బస్టాండ్ దగ్గరే వదిలిపెట్టారు. పోలీసులకు ఈ బాలికలు కనిపించడంతో అదే రోజు సైదాబాద్ తీసుకొచ్చి పునరావాస కేంద్రంలో అప్పగించారు. వారు భరోసా కేంద్ర నిపుణులను పిలిపించి కౌన్సెలింగ్ ఇప్పించగా.. బాలికలు తమపై లైంగిక దాడి జరిగిందని తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐదుగురు యువకులపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**'మహిళలకు భద్రత కరువైంది'**
ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని.. బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త తనను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడలేదని ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. '9 నెలల కాంగ్రెస్ పాలనలో 2 వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సీఎం రేవంత్ రెడ్డి హోంమంత్రిత్వ శాఖను సైతం నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో పూర్తిగా విఫలమయ్యారు. గత ప్రభుత్వ హయాంలో షీ టీమ్స్, సఖి భరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం.' అని పేర్కొన్నారు.



# ఏపీ సర్కారుకు షాక్

**మొదటిపేజీ తరువాయి**

సిబీఐ నుంచి తీసుకొస్తారు. మరొ వ్యక్తి ఎఫ్ఎస్ఎస్ఐఏ నుంచి ఉండే అవకాశం ఉంది. ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్ నాయకత్వం వహించబోతున్నారు. మొత్తం దర్యాప్తును సిబీఐ డెరెక్టర్ ప్రవీణ్ సూద్ పర్యవేక్షించబోతున్నారు. తిరుమల వివాదంపై పదిన్నరకు సుప్రీంకోర్టులో ప్రారంభమైన విచారణలో కేంద్రం తరఫున తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రస్తుతం లడ్డూ వివాదంలో ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని అది కొనసాగితే మంచిదన్నారు. ఆ సిట్ సభ్యులపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారిపై నమ్మకం ఉందని పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన కపిల్ సిబాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం కూడా ప్రభుత్వంలో ఉన్న మరో కీలకమైన వ్యక్తి తిరుమల లడ్డూ వివాదంపై మాట్లాడారని గుర్తు చేశారు. ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులు ఇలా మాట్లాడుతుంటే సిట్ దర్యాప్తుపై ప్రభావం పడుతుందని అందుకే సిట్‌పై తమకు పూర్తిగా నమ్మకం లేదని అన్నారు. అన్ని వర్గాల చి వాదనలు విన్న సుప్రీంకోర్టు స్వతంత్ర దర్యాప్తు జరిపితే మంచిదని జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ బెంచ్ అభిప్రాయపడింది. ఇలా అయితే రాజకీయ జోక్యం అనే అనుమానం లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ స్వతంత్ర దర్యాప్తులో కేంద్ర రాష్ట్ర అధికారులతోపాటు ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుంచి అధికారులు ఉంటే మంచిదన్నారు.

**అసలేం జరిగింది**
పవిత్రమైన తిరుమల లడ్డూ తయారీలో జంతువు కొవ్వు కలిపారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయని చంద్రబాబు చెప్పడంతో ఒక్కసారిగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ దేశంలో సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన నివేదికలను కూడా ప్రభుత్వం బహిర్గతం చేసింది. టీటీడీ ఈవో కూడా ఆ విషయాన్ని ధ్రువీకరించారు. ఇలా అధికారికంగానే సమాచారం బయటకు రావడంతో భక్తుల్లో ఆగ్రహం మిన్నంటింది. వైసీపీ హయాంలో తిరుమలను ఓ టూరిస్ట్ స్పాట్‌గా చేసుకొని దోచుకున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. దీనికి వైసీపీ నుంచి కూడా గట్టి కౌంటర్ వచ్చింది. అలాంటివి తమ హయాంలో జరగలేదని జరిగే అవకాశం లేదని అన్నారు. తిరుమలలో చాలా పటిష్టమైన ఫిల్టరింగ్ వ్యవస్థలు ఉన్నాయని అన్నారు. తిరుమలకు కల్తీ నెయ్యి రావడం తిప్పి పంపడం చాలాసార్లు జరిగిందని గుర్తు చేశారు జగన్. ఈసారి కూడా అదే జరిగిందని అలా కల్తీ నెయ్యి వాహనాలు తిప్పి పంపేశారని చెప్పుకొచ్చారు.



# ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

**మొదటిపేజీ తరువాయి**

బలగాలు, డీఆర్జీ, పారామిలటరీ బలగాలు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి నక్సలైట్ల రహస్య స్థావరంపై దాడి చేశారు. నక్సలైట్లు ఈ దాడిని ఊహించకపోవడంతో తప్పించుకోలేకపోయారు.

**పక్కా సమాచారం రావడంతో ఎటాక్ చేసిన పోలీసులు**
మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో నారాయణపూర్, దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ కోసం భద్రతా దళాలను రంగంలోకి దింపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని కాల్పులు ప్రారంభించాయి. మావోయిస్టులకు, నారాయణపూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన సంయుక్త బలగాలకు మధ్య చాలా కాలంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆ ప్రాంతంలో అడపాదడపా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఇంత పెద్ద ఎన్ కౌంటర్ జరగడం మాత్రం సంచలనంగా మరింది.

**శనివారం చనిపోయిన మావోయిస్టులు ఎవరో గుర్తించే అవకాశం**
ఇప్పటి వరకు 30 మంది మావోయిస్టులు హతమైనట్లుగా తెలిసిందని వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ఇంకా పలువురు నక్సలైట్లు అక్కడే ఉన్నారని వారు ఎదురు కాల్పులు జరుపుతున్నందున ఆపరేషన్ కొనసాగతోందని చెబుతున్నారు. మరణించిన నక్సలైట్ల మృతదేహాలను శనివారం నారాయణపూర్ ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు తరలించే అవకాశం ఉంది. అక్కడ ఎవరెవరు చనిపోయారనేది గుర్తించే అవకాశం ఉంది.

**పోలీసు బలగాల్లో అందరూ సేఫ్**
ఈ ఎన్ కౌంటర్‌లో పాల్గొన్న బలగాలు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందిందని అధికారులు ప్రకటించారు. ఎన్ కౌంటర్‌కు సంబంధించిన మరింత సమాచారం సేకరిస్తున్నారు. బస్తర్ ప్రాంతంలోని సుక్మా జిల్లాలో గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో భద్రతా దళాలు తాత్కాలిక మావోయిస్టు శిబిరాన్ని కూల్చివేసి భారీ పేలుడు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నాయి. ఒక్క రోజు వ్యవధిలోనే మరో ఎన్ కౌంటర్ జరగడం సంచలనంగా మారింది.

# నా ఫామ్ హౌస్ అక్రమం అయితే కూల్చేయండి

**మొదటిపేజీ తరువాయి**

ఇష్టం లేదని .. తమ ఫామ్ హౌస్ అక్రమం అయితే కూల్చివేయాలని ఆయన లేఖలో కోరారు.

**కాంగ్రెస్ ముఖ్యమంత్రికి చెప్పకోవాల్సి రావడం దురదృష్టకరమన్న కేవీపీ**
తనది కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘమైన అనుబంధం ఉందన్నారు. ఇందిరా గాంధీ హయాంలోనే తాను 33 ఏళ్ల వయసులో గాంధీభవన్ ఇంచార్జ్ గాపని చేశానని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రెండు సార్లు అధికారంలోకి తీసుకు రావడంతో పాటు .. రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా కూడా పని చేశానని లేఖలో రేవంత్‌కు కేవీపీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తానన్నారు. తన గురించి ఈ రోజు ఓ కాంగ్రెస్ ముఖ్యమంత్రికి చెప్పవలసి రావడం బాధాకరమని చెప్పుకొచ్చారు.

**మూసీ ప్రక్షాళన వైఎస్ ప్రారంభించి నిధులు లేక ఆపేశారన్న కేవీపీ**
వైఎస్ హయాంలోనే మూసీ ప్రక్షాళన చేపట్టాలనుకున్నారని 2005లో రూ. 908 కోట్లతో సేవ్ మూసీ అనే ఓ పథకాన్ని కూడా వైఎస్ ప్రారంభించారన్నారు. అయితే ఇతర అభివృద్ధి పనులకు ఎక్కువ నిధులు అవసరం కావడం.. మూసి ప్రక్షాళనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉండటంతో ఆ పనులను అప్పటి వైఎస్ ప్రభుత్వం కొనసాగించలేకపోయిందన్నారు. తాను నల్లగొండ జిల్లా నేరేడు చర్ల మున్సిపాలిటిలో ఓటరుగా నమోదు చేసుకున్నానని మూసీ కాలుష్యం వల్ల అక్కడి వారు పడుతున్న బాధలు చూసి.. మూసి ప్రక్షాళన చేయలేకపోవడంపై బాధపడ్డానన్నారు.

**ఫామ్ హౌస్‌లో అక్రమాలుంటే నేనే కూల్చేస్తా**
అజీజ్ నగర్‌లో తన కుటుంబసభ్యులపై ఉన్న ఫామ్ హౌస్ విషయంలో విపక్షాలు తనను ఓ పావుగా వాడుకోడవడ బాధ కలిగిస్తోదంన్నరు. ఈ విషయం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా తనకు బాధకలిగిస్తోందన్నారు. అందుకే అధికారుల్నితన ఫామ్ హౌస్‌కు పంపించి... అక్రమాలు ఉంటే మార్క్ చేస్తే.. తన సొంత ఖర్చుతో కూల్చివేస్తానని లేఖలో పేర్కొన్నారు. తనకు చట్టం నుంచి ఎలాంటి మినహాయింపులు వద్దన్నారు. కేవీపీ లేఖతో తెలంగాణ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోన్న ఆసక్తి ఏర్పడుతోంది

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

**మొదటిపేజీ తరువాయి**

పరిస్థితులు నెలకొన్న వేళ ప్రపంచమంతా భారత్ గురించి మాట్లాడుతుందంటే ఆయా దేశాలకు మన దేశం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. గడిచిన పదేళ్లలో చేపట్టిన సంస్కరణలే అందుకు కారణమన్నారు. ప్రపంచంలోనే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉందని, ప్రస్తుతం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్నామని తెలిపారు. అత్యధికంగా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు తయారయ్యే దేశం మనదేనని ప్రధాని మోదీ అన్నారు. మొబైల్ ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ఉన్నామన్నారు. సంస్కరించు, పనితీరు మెరుగుపరుచు, రూపాంతరం చెందు అనేది తమ ప్రభుత్వం నిత్యం పటించే మంత్రమని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసమే మన బలమని పేర్కొన్నారు. భారత అభివృద్ధి కోసం మరిన్ని నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం; జీఎస్టీని తీసుకురావడం; దివాలా స్మృతి; గనులు, రక్షణ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం; ఎఫ్‌డీఐ నిబంధనలు సరళీకరించడం వంటివి విజయాలుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు.



## ఊరురా వాడవాడల బహుజన బతుకమ్మ సంబరాలు

- **అరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క**

**శాలిగౌరారం, విశాలభారతి:** మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెప్పేందుకు ఊరురా వాడ వాడల బహుజన బతుకమ్మను నిర్వహించడం జరుగుతుందని అరుణోదయ సంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. శాలిగౌరారం మండలం ఊట్కూర్ గ్రామంలోని శుక్రవారం రాత్రి బహుజన బతుకమ్మను ఏర్పాటు చేశారు.తీరొక్క పూలను పేర్చి ఆడబిడ్డలంతా బతుకమ్మను ఆడారు. బహుజన బతుకమ్మ అంటే పూల కవాతు,స్త్రీల కవాతు అంటూ చాటాల్సిన అవసరం ఉందన్నారు. అత్యాచారాలను ప్రతిఘటించడం,ఆత్మగౌరవంతో జీవించడం మహిళల హక్కు అని ప్రతి ఒక్కరూ చాటాలన్నారు. స్త్రీ,పురుషుల సమాన హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయాలన్నారు. సమాజం యొక్క అభివృద్ధి కి స్త్రీలు స్థితిగతులే కోలమానమని సామాజిక విప్లవకారులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని, దేశ విదేశీ సర్వేలు పలు పరిశోధనలు భారత స్త్రీల పరిస్థితిని వెనుకబాటుతనాన్ని ఎత్తి చూపుతున్నాయన్నారు. ప్రత్యేకించి దళిత స్త్రీలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాల్లో ఎస్సీ ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంలోకి పలు సెక్షన్లను సైతం చేర్చాలన్నారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్సూర్, రాష్ట్ర నాయకులు ప్రభాకర్,రమేష్, రాకేష్, సుధాకర్, అనిత, పిఓ డబ్ల్యు రాజేశ్వరి, చెరుకు లక్ష్మి , అన్నెబొయిన సుధాకర్, వేముల రామచంద్రయ్య, బొమ్మకంటి కొమురయ్య, పల్స యాదగిరి, వేముల గోపీనాథ్ రావుల లింగయ్య,పురుషోత్తం రెడ్డి, నిర్మల,బంటు రామ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్మెట్ తండా గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం



**పాలకీడు, విశాలభారతి:** మండలంలోని కల్మెట్ తండా గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాలకీడు ఎస్ఐ లక్ష్మి నర్సయ్య తెలిపిన వివరాలు ప్రకారం 4 అక్టోబర్ 2024 నాడు ఉదయం 9 గంటల సమయంలో కల్మెట్ తండా గ్రామానికి చెందిన దరావత్ శివరామ్ తండ్రి సక్రు నాయక్ దామరచర్ల లో గల తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తిరిగి కల్మెట్ తండా లోని తన నివాసానికి వస్తుండగా కల్మెట్ తండా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకునే సమయానికి జానపాడు దర్గా వైపు వెళుతున్న TS 05 UF 3447 నంబర్ గల లారీని నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి టక్కరు ఇవ్వగా చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో చనిపోయాడు.



## ప్రాథమిక వైద్యశాలలో బతుకమ్మ సంబరాలు

**కరకగూడెం, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులు కారం మధు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రముఖ పండుగ అయినటువంటి బతుకమ్మ వేడుకలు నృత్యాలతో పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణ సంప్రదాయాల్లో ప్రముఖమైనది అని ఆయన అన్నారు.ఈ పండుగ ప్రతి ఇంటి ఆడపడుచులు,ఆడబిడ్డలు జరుపుకునేది. తెలంగాణ ప్రతీకగా బతుకమ్మ నిలిచింది. ఆనాటి నుంచి ఏనాటి వరకు అయిన బతుకమ్మ అనేది తెలంగాణ సంప్రదాయాల్లో ప్రముఖమైనది ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ దుర్గాభవాని ,హెచ్ ఈ ఓ కృష్ణయ్య ,హెచ్.వి భవాని , హెల్త్ అసిస్టెంట్ కృష్ణా, నరసింహ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,108 సిబ్బంది, అందరూ పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.




## ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణ కేంద్రంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం రాష్ట్ర నాయకులు పస్తం సాంబ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వెళ్లి స్టేజి కూలడంతో తీవ్ర గాయలై చికిత్స నిమిత్తం కోసం హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డి ఆమె త్వరగా కోలుకొని మళ్లీ ప్రజల్లోకి వచ్చి ఆమె అమూల్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. శ్రీఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పాలకుర్తి ప్రజల తరపున బేడ(బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం తరపున కోరుకుంటున్నామని అన్నారు. సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు, కిన్నెర చిన్న గురవయ్య, మహబూబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు, పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకి సమ్మయ్య, తొర్రూర్ డివిజన్ కమిటీ నెంబర్ నర్కుటి మద్దయ్య, సాయి నగర్ సహ కార్యదర్శి చార్ల సాంబశివుడు, శివ స్వామి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం మిత్ర మండలి ఆర్థిక సహాయం



**మణుగూరు, విశాలభారతి:** మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాడు మణుగూరు మున్సిపాలిటీ కమలాపురం ప్రాంతానికి చెందిన బోళ్ళ రమణ (56) అనారోగ్యంతో మరణించింది. వీరిది అతి నిరుపేద కుటుంబం ఈ విషయం తెలిసి స్పందించి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ వారు బోళ్ల రమణ కుటుంబ సభ్యులకు రూ. 3000 దహన సంస్కారాల కోసం అందచేశారు. వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున యాదవ్ ట్రస్ట్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్

- **ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం, డి.ఎస్.పి, సి ఐ**



**మణుగూరు, విశాలభారతి :** మణుగూరు స్టేడియంలో కి శే గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా, గంట్ల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి టోర్నమెంట్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా సంతోషకరమని యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ఇటువంటి స్పోర్ట్స్ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆయన అన్నారు. క్రీడలు ఆడడం వలన మనిషికి మానసిక ఒత్తులు లేకుండా ఆనందంగా ఉల్లాసంగా ఉంటారు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని వాటిని స్నేహభావంతో తీసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా అనేక మంది క్రీడాకారులకు ఉపయోగపడుతున్న మణుగూరు గ్రౌండ్ డెవలప్మెంట్ గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి మరియు సింగరేణి జిఎం దృష్టికి తీసుకు వెళ్లి గ్రౌండ్ డెవలప్ చేయడం లో పూర్తి సహకారం ఉంటుంది అని తెలియచేసారు. గట్ల రాంబాబు తండ్రి గారు గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా క్రీడలు నిర్వహించిన్న రాంబాబు కుటుంబ సభ్యులకి కృతజ్ఞతలు తెలియ చేసారు. రాంబాబు మన మణుగూరు పోలీస్ స్టేషన్లో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిగా ఒక మంచి ఆఫీసర్ గా ఒక మంచి పేరు తెచ్చుకున్నారు అని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తూ ఒక మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూవున్నారు అని తెలియచేసారు అనంతరం పాయం , మణుగూరు ఎస్పీ మణుగూరు సి ఐ ,క్రికెట్ అడి ఇరు జెట్లకు అల్ ది బెస్ట్ తెలియ చేసారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి , సి ఐ సతీష్ కుమార్, మణుగూరు మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు అభిమానులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు

- **గ్రామస్థాయిలో మంచినీటి సరఫరాను మెరుగుపరచడమే లక్ష్యం**

**పినపాక, విశాలభారతి:** పినపాక మండల కేంద్రం రైతు వేదికలో శుక్రవారం నాడు గ్రామ మంచినీటి సహాయకులుగా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. కరకగూడెం పినపాక ఉమ్మడి మండలాల గ్రామం మంచినీటి సహాయకులు ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. మిషన్ భగీరథ ఇంట్రా డి ఇ ఇ జి.బ్రహ్మదేవ్ శిక్షణ తరగతులు ప్రారంభించి ప్రసంగించారు. గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించడానికి త్రాగునీటి సరఫరా లో సాంకేతిక ఇబ్బందులను పరిశీలించడానికి మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఆధ్వర్యంలో ఒక్కో గ్రామ పంచాయితీ నుండి ఒకరిని లేదా ఇద్దరినీ గ్రామపంచినీటి సహాయకుడిగా ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు. చేతిపంపుల మరమ్మత్తులు, మోటార్ల మరమ్మత్తులు, పైపులను లీకేజీలు అరికట్టడం, నీటి నాణ్యత పరీక్షల వంటి అంశాలపై నాలుగు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డి ఇ ఇ జి. బ్రహ్మదేవ్ సహాయకులకు పలు సూచనలు చేశారు. మంచినీటి సరఫరాలో తలెత్తే చిన్న చిన్న పనులను సత్వరమే పరిష్కరించేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగ పడాతాయన్నారు. అందరూ ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని గ్రామినీటి సరఫరాలో తలత్తే సాంకేతిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## సోయా పంటను ఎంఎస్పి ధర కంటే అదనంగా కొనుగోలు చేయాలి

- **ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**బాల్కొండ, విశాల భారతి** ఎకరానికి 6 క్వింటాళ్ల సీలింగ్ లేకుండా రైతులు పండించిన మొత్తం సోయా పంటను ఎంఎస్పి ధర కంటే అదనంగా 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి, అలాగే జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులను మాజి మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.జిల్లాలో మంత్రుల రివ్యూ మీటింగ్ ఉన్న విషయాన్ని ఈ రోజే తెలపడంతో మీటింగ్ వెళ్లలేని పరిస్థితుల్లో సోయా కొనుగోలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అనుకున్న డిమాండ్ లను వీడియోలో మీడియా ద్వారా ఎమ్మెల్యే వేముల తెలియజేశారు. ఈ వీడియోలో ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 1,30,000 ఎకరాలలో సోయా పంట పండుతుంది (కామారెడ్డి 90 వేలు, నిజామాబాద్ 40 వేలు ఎకరాలు) ఎకరానికి 10 నుండి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తే,ప్రభుత్వం ఎకరానికి 6 క్వింటాళ్ల మట్టుకు మాత్రమే తీసుకుంటుందని తెలిపారు. మిగతా పంటను అమ్ముకోవలంటే రైతులు మళ్ళీ ప్రవేట్ వ్యాపారుల చుట్టూ తిరిగి క్వింటాలుకు 4300 రూపాయలకే అమ్ము కోవాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వమే సోయా కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి పంట కొనుగోలు చేయాలని గత వారం ఆయన డిమాండ్ చేసిన సంగతి గుర్తు చేశారు. తదనంతరం ప్రభుత్వం మొక్కుబడిగా మాత్రమే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఎంఎస్పి ధర కంటే అదనంగా 500 బోనస్ ఇచ్చి క్వింటాలుకు 5392 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



## దుర్గామాతకు 'నీలం' దంపతుల పూజలు

**- కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు**

**పటాన్ చెరు,విశాలభారతి:**దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేత నీలం మధు దంపతులు దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని తన ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని దర్శించుకుని వారు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రజలు దేవినవరాత్రులు నిర్వహించి విజయదశమి జరుపుకుంటారని అన్నారు. అమ్మవారు ఈ దేవినవరాత్రులలో వివిధ అలంకారాలతో భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా కొలువుదీరుతారని ఆయన చెప్పారు. భక్తులు దేవి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే సమాజంలో చెడుపై మంచి విజయం సాధిస్తుందని విశ్వశిస్తారని నీలం మధు తెలిపారు.



## కల్వకుర్తిలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

**కల్వకుర్తి విశాల భారతి** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అధ్యక్షతన అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నిర్వహిస్తున్నారు. నవరాత్రి సభలో భాగంగా శుక్రవారం రెండవ రోజు అమ్మవారు ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. రూ.20 లక్షల నగదుతో అమ్మవారిని ఎంతో దేదీప్యమానంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలై దంపతులచే సామూహిక కుంకుమార్చనలు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, అవోపా వారిచే అమ్మవారికి తిలక ధారణ కార్యక్రమం నిర్వహించారు. దేవతలందరికీ నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ, భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు. సాయంత్రం మురళి మనోహర్ పుట్టి చే హిందుత్వం గురించి హిందూ సంప్రదాయాల గురించి భక్తులకు వివరించారు. మహిళలచే పారాయణం, కోలాటం, దాండియా మొదలగు కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం అనుబంధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 5న రీజినల్ మీట్, జోన్ అడ్వైజర్ కమిటీల సమావేశం



**కల్వకుర్తి, విశాల భారతి** ఈనెల 5న లయన్స్ క్లబ్ ల రీజనల్ చైర్మన్, జోన్ అడ్వైజర్ కమిటీల సమావేశం కల్వకుర్తిలోని లయన్స్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ సంపతి జనార్ధన్ రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోన్ 1 పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట, లైన్స్ క్లబ్ ఆఫ్ నాగర్ కర్నూల్, లైన్స్ క్లబ్ ఆఫ్ జడ్చర్ల, లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా, జోన్ 2 పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, లైన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీ నగర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కందుకూర్, జోన్ 3 పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ స్టార్స్, లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ టౌన్, లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ సేవా సంకల్ప్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శిలు, కోశాధికారులు, విధిగా సాయంత్రం 5 గంటల వరకు కల్వకుర్తిలోని లయన్స్ భవన్ లో చేపట్టే రీజినల్ మీట్ కు హాజరుకావాలని.. క్లబ్ లు చేపట్టే కార్యక్రమాలు, చేపట్టే సేవా కార్యక్రమాల వివరాలను అందజేయాలని లయన్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను కోరారు. అదేవిధంగా జోన్ అడ్వైజర్ కమిటీ సమావేశం అదే రోజు అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు జోన్ చైర్మన్ సంపతి జనార్ధన్ రెడ్డి తెలిపారు. తమ జోన్ పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, హైదరాబాద్, బాలాజీ నగర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు, లైన్స్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, హాజరు కావాలని వారు చేసే కార్యక్రమాలతో పాటు పూర్తి వివరాలు తెలపాలని జోన్ చైర్మన్ సంపతి జనార్ధన్ రెడ్డి కోరారు.

## దసరాకి ఊరెళ్లేవారు జాగ్రత్త..

- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి , విశాల భారతి::** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది తమ సొంత గ్రామాలకు కానీ ఇతర గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు కొన్ని సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి అన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. దీంతోపాటు మరెన్నో సూచనలు చేశారు. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చు అని సంతోషకరమైన పండుగను ముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నక్సలైట్ నని బెదిరించి రూ.50 లక్షలు డిమాండ్ చేసిన వ్యక్తి అరెస్టు

- **జిల్లా ఎస్పి రావుల గిరిధర్**



**వనపర్తి, విశాల భారతి::** దురాశ దుఃఖానికి చేటు అన్నట్లు కష్టపడకుండా ధనవంతులుగా మారాలనే దుర్బుద్ధితో నక్సలైట్ అవతారమెత్తి అమాయకులను బెదిరించి పోలీసులకు పట్టుబడిన సంఘటన వనపర్తి జిల్లాలో చోటు చేసుకుంది. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, మామిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన తిప్పిరెడ్డి సుదర్శన్ రెడ్డి అలియాస్ ప్రమోద్ రెడ్డి అనే వ్యక్తి మాజీ నక్సలైట్ గా చెప్పుకొని సోలిపూర్ గ్రామానికి చెందిన తేనేటి శేఖర్ రెడ్డికి ఫోన్ చేసి రైస్ మిల్లు అసోసియేషన్ నుండి 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తాను మాజీ నక్సలైట్ నని చెప్పి అడిగిన డబ్బులు వెంటనే ఇవ్వకుంటే చంపుతానని చెప్పి బెదిరించాడు. తేనేటి శేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఘనపూర్ పోలీసులు కేసు నమోదు చేసి సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తిని సాంకేతిక సహాయం, కేసు పరిశోధనలో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు నిందితుడి కోసం గాలిస్తుండగా ఖిల్లాఘణపురం బస్టాండ్ పరిసర ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా నిందితుడిని ఖిల్లాఘనపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసు విచారణలో నిందితుడు తను చేసిన నేరం ఒప్పుకున్నాడు. ఎలాగైనా ఆర్థికంగా ఎదగాలని చేసిన అప్పులను తీర్చాలనే ఉద్దేశంతో తన దగ్గర ఉన్న రివాల్వర్ చూపించి బెదిరించి 15 లక్షల ఇవ్వాలని పెద్దపల్లిలోని ఒక రైసుమిల్ ఓనర్ను బెదిరించి డబ్బులు తీసుకున్నాడు.ఆ తర్వాత అదే విధంగా మరి కొందరిని బెదిరించి ఎక్కువ డబ్బులు సంపాదించడంతో సుల్తానాబాద్, కరీంనగర్, సుబేదారి, మిర్యాలగూడ, వంటి ఏరియాలలో కూడా కొంతమందిని డబ్బులు ఇవ్వాలని బెదిరించినాడు. ఆ ఏరియాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడంతో అరెస్టయ్యి జైలు పాలయ్యాడు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాలు పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు.ఈ కేసును తొందరగా చేదించిన కొత్తకోట సీఐ ,రాంబాబు, ఖిలా ఘనపూర్ ఎస్సై, సురేష్ పోలీస్ కానిస్టేబుళ్లు, లింగం రాజులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించారు.

# 48 గంటలలో రైతు ఖాతల్లో డబ్బులు జమకు చర్యలు

- సన్న రకం వడ్లకి రూ.500 బోనస్
- నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి




**సూర్యాపేట, విశాల భారతి** ధాన్యం కోనుగోలు అయిన 48 గంటలలో రైతు ఖాతలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో వానాకాలం (202425) ధాన్యం కొను గోళ్లపై జిల్లా లోని వ్యవసాయ అధికారులు, ఐకేపీ, మెప్మా, పి ఎ సి ఎస్,డెట ఎంట్రి ఆపరేటర్లు లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల లో సన్న రకం వడ్లకు మద్దతు ధర పై రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో 63 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 129,మెప్మా ఆధ్వర్యం లో 13 మొత్తం 206 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఇంకా ఏమైనా అవసరం అనుకుంటే మరి కొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మండల స్థాయి లో తహసీల్దార్, ఎంపిడిఓ, ఎస్ ఐ,మండల వ్యవసాయ అధికారి, ఎ ఈ ఓ లు,ఏపీఎం, పి ఎ సి ఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, సిఇఓ, మెప్మా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ కమిటీ ద్వారానే మండలంలో దొడ్డు రకం, సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేయాలో మూడు రోజులలో తెలియపర్చాలని, అలాగే అక్టోబర్ 15 లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జి ఓ నెంబర్ 27 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏ రకం వడ్లు సన్న రకానివో, దొడ్డు రకానివో విడుదల చేశా రని మన జిల్లా లో 4,72,934 ఎకరా లలో వరి పంట సేద్యం చేశారని ఎ ఈ ఓ లు పంట నమోదు కార్యక్రమం ద్వారా 3,79,746 ఎకరాలలో సన్న రకం వడ్లు, 93,188 ఎకరాలలో దొడ్డు రకం వడ్లు పండిస్తున్నారని నమోదు చేయటం జరిగిందని, ఏ ఈ ఓ ల ద్వారా రైతులు తెచ్చే ధాన్యంతో సరిచేసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే మిషన్, ధాన్యం శుద్ధి చేసే యంత్రం, మైక్రో మీటర్, ట్యాబ్, గన్ని సంచులు, త్రాగు నీరు, హమాలీలు లాంటి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు సన్న రకం వడ్లలో తాలు లేకుండా, తేమ శాతం 14 ఉండేవిధంగా చూసుకొని వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరపై బోనస్ రూ. 500 పొందాలని కలెక్టర్ అన్నారు. వరుస క్రమంలో రైతులకి గన్ని సంచులు ఇచ్చి ధాన్యాన్ని సంబంధిత మిల్లుకి ఎగుమతి చేయాలని వెంటనే ట్రక్ షీట్ జారీ చేసి డేటా ఎంట్రీ చేసి 48 గంటలలో రైతులకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారులతో పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసి అన్ని సెంటర్ లను ఆకస్మిక తనిఖీ లు చెపడతామని అన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నా, కొత్త కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నా మండల స్థాయి కమిటీ ద్వారా జిల్లా అధికారులకి తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి వి. వి అప్పారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి డి రాజేశ్వరరావు, సివిల్ సప్లై డి యం టి యన్ ఎస్ ప్రసాద్ , జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇంచార్జి జిల్లా సహకార అధికారి శ్రీనివాస్,ఎ ఈ ఓ లు, పి ఎ సి ఎస్ అధికారులు, ఐకేపీ నిర్వాహకులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ధనలక్ష్మి అవతారంలో దుర్గామాత

**ఆమనగల్లు, విశాలభారతి :** ఆమనగల్లులోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో ప్రజలకు దర్శన మిచ్చారు. మహిళలుసామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిత్య హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సహా కమిటీ సభ్యులువీరబొమ్మ రామ్మోహన్, నరసింహ, కృష్ణయ్య, రమేష్,సుమన్, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో డీజే వినియోగం నిషేధం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పి గిరిధర్ వెల్లడి



**వనపర్తి, విశాల భారతి::** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వనపర్తి జిల్లా పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో ఊరేగింపుల్లో డిజె సౌండ్ మిక్సర్లు, యాంప్లి ఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ , ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బి.ఎన్.ఎస్ 223, 280, 292, 293, 324, బి.ఎన్.ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరీ అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ,ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు.



# సూర్య ప్రకాష్ రావును సన్మానించిన వెంకటేష్

**కల్వకుర్తి, విశాల భారతి** ఈనెల 1వ తేదీన కల్వకుర్తి సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావును రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో సూర్యప్రకాష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప్పల వెంకటేశ్ అభిమానులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు ధారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భగత్ సింగ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వి కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు, అల్లుడు కృష్ణ, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి** పేద ప్రజలకు ప్రభుత్వాలు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చారగొండ మండలం తుర్కలపల్లి గ్రామనికి చెందిన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఆయన వెంట నాగులు నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీమహాలక్ష్మి దేవి ఐదవ వార్షికోత్సవ కార్యక్రమం



**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఐదవ వార్షికోత్సవ కార్యక్రమాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కళాశాలతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించి మొదటగా గణపతి పూజ, గౌరీ పూజ, పుణ్యా వచన కార్యక్రమం, తధానంతరం నవ గ్రహ పూజ, అష్టదిక్పాలకుల పూజ, కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని కలశంలోని ఆహ్వానించి హోమం కార్యక్రమాలతో 108 కలశాలలో కర్ణుని ఆహ్వానించి అమ్మవారికి అభిషేకం నిర్వహించి పంచామృతాలతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పురోహితులు కిరణ్ తెలిపారు. శనివారం రోజున హోమాది కార్యక్రమాలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం తర్వాత అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాదాల శ్రీనివాస్, టేకులపల్లి నర్సారెడ్డి, మీసాల రాజేశ్వర్, బట్టు శేఖర్, రఘు, మధు, అశోక్ లోకేష్, శివాజీ, సాగర్ గౌడ్, రాందాస్, బాబయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు



స్పందన (ఫైల్ ఫోటో)



మనోజ్ అలియాస్ బాలు నిందితుడు

# మియాపూర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- మియాపూర్ దీప్తి శ్రీనగర్లోని సాఫ్ట్వేర్ ఇంజనీర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు
- సాఫ్ట్వేర్ ఇంజనీర్ స్పందనను చంపింది తన క్లాస్మెట్ మనోజ్గా గుర్తింపు
- నిందితుడు మనోజ్ను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపిన పోలీసులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్ నగరంలోని మియాపూర్ దీప్తి శ్రీనగర్ లోని సాఫ్ట్వేర్ ఇంజనీర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్పందన మాజీ ప్రియుడే హత్య చేసినట్లు తెలింది. మియాపూర్ సీబీఆర్ ఎస్టేట్లో స్పందన హత్యకు గురైన తర్వాత సీసీటీ ఫుటేజ్ ఆధారంగా మర్డర్ చేసింది మందల మనోజ్ కుమార్ (బాలు) గా గుర్తించారు. అయితే, మనోజ్ స్పందన ఇద్దరు ఓ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు.ఎప్పటి నుంచో ఇద్దరు క్లాస్ మేట్స్ కావడంతో స్పందనపై మనోజ్ ఇష్టం పెంచుకున్నాడు. మధ్యలో తనకు పెళ్లి కావడంతో మనస్థాపానికి గురైన మనోజ్ (బాలు) స్పందన భర్తతో వివాదాలు కావడంతో దూరంగా ఉంటున్న ఆమెపై నిందితుడు ప్రేమ పెంచుకున్నాడు. ఇక, తనను ప్రేమించమంటూ పలుమార్లు స్పందనపై మనోజ్ ఒత్తిడి చేశాడని పోలీసుల విచారణలో తేలింది.ఇక,స్పందన తన ప్రేమను తిరస్కరించడంతో తట్టుకోలేక పోయినా మనోజ్ (బాలు).. తనను పట్టించుకోకుండా ఇతరులతో స్పందన స్నేహంగా ఉండటం చూసి తట్టుకోలేక పోయిన మనోజ్.. ఆమెపై పగను పెంచుకున్నాడు. ఇక, సీబీఆర్ ఎస్టేట్ వాళ్ళు ఉన్న అపార్ట్మెంట్లకు చొరబడి స్క్రూ డ్రైవర్, బండరాయితో ఆమె మొహంపై దాడి చేసి హత్య చేశాడు. కాగా, కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు మనోజ్ చంపినట్టుగా గుర్తించారు. అతడ్ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, విశాలభారతి** ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని, యోగా మన మనస్సునే కాదు, శరీరాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవన్ లో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ రాష్ట్రస్థాయి యోగ పోటీలను శుక్రవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఆరోగ్యాన్ని పొందడం, జీవన నాణ్యతను మెరుగుపరచడం వంటి అనేక ప్రయోజనాల కారణంగా యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి యోగాపై శ్రద్ధ పెరిగేలా కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన యోగ అభ్యాసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తులసీదాస్, కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి కృపాకర్, జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆమనగల్లు సిపిఎం ఏరియా కార్యదర్శిగా శివశంకర్

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు సిపిఎం ఏరియా కార్యదర్శిగా తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పిప్పళ్ళ శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆమనగల్లులో నిర్వహించిన ఏరియా మహాసభలో కన్వీనర్ కానుగుల వెంకటయ్య అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శిగా శివశంకర్, సభ్యులుగా మల్లేష్, నరసింహ, యాదయ్య, హంసమ్మ, యూనుస్, అమ్మన్న, రమేష్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఆదిభట్ల మున్సిపాలిటీలో రూ. 35 లక్షలతో సీసీ రోడ్లు, త్రాగు నీరు పైప్ లైన్ పనులు ప్రారంభోత్సవం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఆదిభట్ల మున్సిపాలిటీలోని వార్డులలో రూ .35 లక్షలతో అభివృద్ధి పనులకు మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రెండవ వార్డులో రూ. 15 లక్షలు సీసీ రోడ్డు, నాలుగు వార్డులో రూ. 9 లక్షలు , ఆరో వార్డులో రూ. 6 లక్షలు , 11వ వార్డులో 3 లక్షలతో వాటర్ పైప్ లైన్ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదిభట్ల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి మున్సిపాలిటీనీ అభివృద్ధి, ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయపాల్ రెడ్డి, కృష్ణంరాజు, జంగయ్య , రాములు, వసంత మల్లేష్, వివిధ శాఖల అధికారులు, డిఈ వెంకన్న, ఏఈ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# మత రాజ్యాంగం తీసుకురావాలని బిజెపి కుట్ర

**ఆమనగల్లు, విశాలభారతి :** జమిలి ఎన్నికల పేరుతో దేశంలో ఫెడరల్ వ్యవస్థను రద్దుచేసి సెక్యులరిజం లేకుండా చేసి మత రాజ్యాంగం తీసుకురావాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఎం ఆమనగల్లు ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య ఆరోపించారు. శుక్రవారం ఆమనగల్లు ఏరియా మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు ఉండి ఏకత్వంలో భిన్నత్వమైన దేశాన్ని మత దేశంగా మార్చాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్రంలో మైనార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు వేగవంతం చేస్తుందని వారి చర్యలను సిపిఎం ఎప్పటికప్పుడు తిప్పి కొడుతుందని పేర్కొన్నారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే ఎన్నిక అనే విధంగా బిజెపి తనకు నచ్చిన రాజ్యాంగం అమలు చేయాలని చూస్తున్న ప్రయత్నాన్ని, మత రాజకీయాలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కురుమయ్య, శివశంకర్, మల్లేష్, నరసింహ, హంసమ్మ, అమ్మన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవ చింతన అలవర్చుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కడ్తాల మండల కేంద్రంలో రెండవ రోజున అమ్మవారు గాయత్రి దేవి రూపంలో దర్శనమిచ్చారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి స్థానిక నేతలతో కలిసి దర్శించుకున్నారు. మండప ప్రాంగణంలో అమ్మవారికి చీరను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవ చింతన అలవాటు చేసుకోవాలని, దైవభక్తి కలిగి ఉండాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను భారీ డీజే లకు తావివ్వకుండా భజన కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, మూడ అశోక్, శేఖర్ నేత, సాయి ప్రభు నిర్వాహకులు మహేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, అశోక్ రెడ్డి,సన్నీ, వినయ్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా బాషబోయిన వేణురాజ్



**సూర్యాపేట,విశాలభారతి:** టీజె ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు న్యాయవాది బాషబోయిన వేణురాజ్ నియమితులయ్యారు. ఈ మెరకు టీజె ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేణురాజ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పౌరులకి చట్టాలపై వగాహన కల్పిస్తూ పేదలకు న్యాయం దక్కేలా పనిచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ శాసనమండలి సభ్యులు ప్రో కోదండరాంకి కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రతి మహిళను ఆరోగ్యవంతురాలుగా తీర్చిదిద్దడమే గ్రామ సభ లక్ష్యం

**చిగురుమామిడి, విశాల భారతి** ప్రతి మహిళను ఆరోగ్యవంతురాలుగా తీర్చిదిద్దడమే శుక్రవారం గ్రామసభ లక్ష్యం అని ఎంపీడీవో కాజా మొనుద్దీన్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని 3వ అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఖాజామొహినిద్దీన్, గ్రామ ప్రత్యేక అధికారి రాజుల నాయుడు, మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవిలు హాజరై శుక్రవారం గ్రామసభ లక్ష్యాన్ని వివరించారు. గర్భిణి మహిళలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషకాహారుని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలను తప్పకుండా ఇవ్వాలని, ముర్రుపాలు తాగడం వల్లే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని చెప్పారు. గర్భిణీలు సాధారణ ప్రసవం జరిగేలా వైద్యులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు. ఇంటికి దీపం ఇల్లాలు అని, అలాంటి ఇల్లాలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ఆ ఇల్లు ఆనందంగా ఉంటుందన్నారు. మహిళలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్యంపై సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, పద్మ,నిర్మల, రేణుక,ఆశ వర్కర్లు కల్పన, కవిత, స్వరూప,వివోలు రజిత, శారద, సరిత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల్లో పెరుగుతున్న కన్సల్టెన్సీల ప్రభావం

- గీతం చర్చాగోష్ఠిలో వక్తల అభిప్రాయం

**పటాన్ చెరు,విశాలభారతి:** మన దేశ ఎన్నికల ప్రచారంలో రాజకీయ కన్సల్టెన్సీల ప్రభావం క్రమంగా పెరుగుతూనే ఉందని ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ 'భారతదేశంలో ఎన్నికల ప్రచారాలు – పెరుగుతున్న రాజకీయ సలహాదారుల పాత్ర' అనే అంశంపై శుక్రవారం ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ కైలాష్ కున్హి క్రిష్ణన్, లైడెన్ లోని రాయల్ నెదర్లాండ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ అండ్ కరీబియన్ స్టడీస్ లో రీసెర్చి ఫెలో డాక్టర్ విఘ్నేష్ కార్తీక్ కేఆర్ వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. భారతదేశ ఎన్నికల దృశ్యంలో రాజకీయ కన్సల్టెన్సీల పాత్ర పెరగడంపై డాక్టర్ విఘ్నేష్ ప్రధానంగా ప్రసంగించారు. ఈ కన్సల్టెన్సీలు వ్యూహాత్మక వనరుల కేటాయింపు, ఉపన్యాస మెళకువలు, సిబ్బంది నిర్వహణ ద్వారా పార్టీలకు అధికారం ఇస్తాయని, పొలిటికల్ ఎడ్జ్ (2014) వంటి మార్గదర్శకుల నుంచి నేషన్ విత్ నమో (202324) వంటి సైద్ధాంతిక కన్సల్టెన్సీలుగా మారడాన్ని విఘ్నేష్ ఉటంకించారు. ఈ మార్పుకు దారితీసే ముఖ్య కారకాలు మనదేశ అధిక జనాభా, లోతైన ప్రజాస్వామ్యీకరణ, పెరిగిన సాంకేతికత వినియోగం, సగం మంది మాత్రమే తిరిగి ఎన్నికవడంగా ఆయన పేర్కొన్నారు. భారతదేశ ఎన్నికల ఖర్చులు ఇప్పుడు అమెరికాకు పోటీగా ఉన్నాయని, స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకు ప్రధాన ఆందోళనగా ఉద్భవించాయని చెప్పారు. భారత రాజకీయ పార్టీలను కేంద్రీకృత ఎన్నికల యంత్రాలుగా మార్చడం గురించి ప్రొఫెసర్ కైలాష్ కున్హి విశదీకరించారు. వాటిని బలహీనంగా వ్యవస్థీకృతంగా, అతిగా కేంద్రీకరించబడినవిగా ఆయన అభివర్ణించారు. 1989 నుండి రెండు పార్టీల పోటీ నుంచి మూడవ పార్టీ వ్యవస్థ ఆవిర్భావాలను ప్రస్తావించారు. అనేక రాజకీయ పార్టీలు ఇప్పుడు వారి సంస్థాగత నిర్మాణాలు, సిద్ధాంతాలలో చాలా సారూప్యతను కలిగి ఉన్నాయన్నారు. బయటి నిధుల వనరులపై ఎక్కువగా ఆధారపడే రాజకీయ నాయకుల జవాబుదారీతనం గురించి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలు, పార్టీ సభ్యుల పాల్గొనే విధానాలను ఎలా ప్రభావితం చేస్తుందో ప్రొఫెసర్ కైలాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థుల ఎంపిక పరిణామ స్వభావాన్ని కూడా ప్రస్తావించారు. పార్టీ నాయకత్వం తరచుగా స్వయంగా ఎన్నికల ఖర్చును భరించగల అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తోందన్నారు. రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం, జవాబుదారీతనంపై ఈ మార్పుల ప్రభావం గురించి ఆలోచించవలసిందిగా హాజరైన వారిని ఆలోచింపజేయడం ద్వారా ప్రొఫెసర్ కైలాష్ తన ప్రసంగాన్ని ముగించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మయాంక్ మిశ్రా, నిర్వాహకుడు డాక్టర్ సురేష్ కుమార్ దిగుమర్తి పాల్గొన్నారు.



# ప్రజాస్వామిక పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకం

- ధర్మార్జున్

**సూర్యాపేట, విశాల భారతి** భారత స్వాతంత్ర పోరాటం నుండి మొన్న జరిగిన తెలంగాణ విముక్తి వరకు కూడా జరిగిన ప్రతి పౌర, ప్రజాస్వామిక ఉద్యమాలలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. శుక్రవారం తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయలో జరిగిన తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా కమిటీ నిర్మాణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తులు అని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో కనీస ప్రజాస్వామిక విలువలు లేకుండా కేసీఆర్ అణచి వేత పాలన సాగించాడని, రాజకీయాలను కలుషితం చేశాడని, డబ్బులు,అవినీతి చుట్టూ అధికారాన్ని రాజకీయాలను తిప్పినాడని విమర్శించినారు. తెలంగాణలో రాజకీయాల మార్పే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ జనసమితి పార్టి కి, న్యాయవాదులు అండగా ఉండాలని కోరారు. లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్ర కాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, లీగల్ సెల్ నాయకులు,వీరేష్ నాయక్ బొజ్జ అనిల్ , సుధాకర్ గౌడ్ ,సతీష్ ,పాషా, సుధాకర్ గౌడ్, ఇట్టమల్ల శ్రీనివాస్, నవీన్ , లోకేష్, తది తరులు పాల్గొన్నారు. అనంతరం సమావేశం పలు తీర్మాణాలను ఆమోదించింది. న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. 41 సి ఆర్ పీసీ నీ రద్దు చేయాలి, జూనియర్ న్యాయవాదులందరికి స్కాలర్ షిప్ లు అందజేయాలి, న్యాయవాదుల కు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసి ఇండ్ల ప్లాట్లు కేటాయించాలి.

**నూతన కమిటీ ఏర్పాటు:**

జన సమితి పార్టీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ జన సమితి లీగల్ సెల్ సమావేశంలో జిల్లాకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంచం చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన యువ న్యాయవాది షేక్ నాగుల్ పాషా, ఉపాధ్యక్షులుగా ధరావత్ వీరేష్ నాయక్, బొజ్జ అనిల్, భాష బోయిన వేణు రాజు, సహాయ కార్యదర్షులుగా మంగు నాయక్, సుధాకర్ గౌడ్, సతీష్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, శ్రీనివాస్, బచ్చలకూరి గోపీలను ఎన్నుకున్నారు.



# మృతుని కుటుంబానికి అండగా పాండు గౌడ్

**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక చెన్నయ్య శుక్రవారం అకస్మాత్తుగా మరణించాడు. విషయం తెలుసుకున్న జిలేళ్ళ మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ తక్షణ సాయంగా మృతుని కుటుంబ సభ్యులకు రూ. 3500 లు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసనిచ్చారు. ఆయనతో పాటు జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ వార్డు సభ్యులు గోసుల పాండురంగారెడ్డి, చిక్కొండ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ జిలేళ్ళ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ముత్యాల రమేష్, జిలేళ్ళ గౌడ సంఘం అధ్యక్షులు పట్టపర్ల జంగయ్య, కర్నాటి కృష్ణయ్య, గుమ్మకొండ లక్ష్మయ్య, ఎముక రవి, పట్టపర్ల శేఖర్ గౌడ్, గుమ్మకొండ విష్ణు, నాప శివ, కర్నాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

- కౌన్సిలర్ అలేఖ్య తిరుమల

**వనపర్తి, విశాల భారతి::** శరణవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని వల్లభ నగర్ 33 వార్డులోని రామ్ సేన యూత్ మహిళ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రుల్లో భాగంగా 33వ కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల సుందరి దేవి రూపంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పుష్పాభిషేకం నిర్వహించి వార్డు ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల కోరారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా దేవి నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ సేన యూత్ మహిళలు, మాజీ కౌన్సిలర్ ఉంగరం తిరుమల్ వారి కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంతో సింగిల్ విండో చైర్మన్ ప్రత్యేక పూజలు



**చిగురుమామిడి, విశాల భారతి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం రెండవసారి విజయవంతంగా దుర్గామాతని ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవీ (శైలపుత్రి) అవతారంలో పూజలు అందుకున్నట్లు చెప్పారు. సుందరగిరి ఎక్స్ రోడ్ లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాన్ని జంగ భూపాల్ రెడ్డి దంపతులు అందజేసినట్లు చెప్పారు. మొదటి రోజు సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి కుటుంబ సభ్యులు పూజలో పాల్గొన్నారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల పవన్, జంగ శ్రీనివాస్ రెడ్డి, మోలుగురి శ్రవణ్,రమేష్, జంగ భూపాల్ రెడ్డి, కుంట గోపాల్, బొల్లబత్తిని మహేష్, బద్దం మల్లారెడ్డి, మౌటం రాజు,వీరాస్వామి, కక్కెర్ల వెంకటేశ్వర్లు, కక్కెర్ల తిరుపతి, గోగూరి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల సతీష్,బట్టు సమ్మయ్య, తుటైలా సుధాకర్, రామోజు కృష్ణమాచారీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఆమనగల్లు, విశాల భారతి :** గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కమిటీ చైర్ పర్సన్ చిలుకా మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించి, హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెకానిక్ బాబా, సురేందర్ రెడ్డి,ఫరిద్, అశోక్ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**కల్వకుర్తి విశాల భారతి** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక చెన్నయ్య అనే వ్యక్తి శుక్రవారం అకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లెల్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల రాములు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం తక్షణసాయంగా రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మగోని రవి గౌడ్, మాజీ వార్డు మెంబర్లు బాల్ జంగయ్య, సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిత్యవసరాల వస్తువుల ధరలపై నియంత్రణేది?

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**సూర్యాపేట, విశాల భారతి** రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు ధరలు పై పైకి వెళితే ధరలు పెరుగుదలపై నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈమధ్య భారీ వర్షాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇది అదునుగా భావించి మధ్య దళారులు, వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టించి నిత్యవసర సర్కులైన బియ్యం, కందిపప్పు, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, పెసరపప్పు ,నూనె ,అల్లం , కూరగాయలు, తదితర వస్తువులను గోడౌన్ లో తరలించి కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ, సివిల్ సప్లై, పౌరసరఫరా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. దసరా, దీపావళి పండుగలు వస్తున్నందున చౌక దుకాణాలు ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని వారు ప్రభుత్వాలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంద్యాల రాంరెడ్డి, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, పెద్ద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన

**ధర్పల్లి, విశాల భారతి:** గత తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ధర్పల్లి మండల కేంద్రంలో దుర్గదేవి మండపం వద్ద సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి దేవి శరన్నవరాత్రులకు మహిళలచే సామూహిక కుంకుమార్చన, పిల్లలకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించి గెలుపు పొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజశేఖర్, అక్షయ్, మధుకర్,ప్రణయ్, మనీష్,సంకెంత్,రితేష్,హేమంత్,లడ్డు, కార్తీకేయ, విఘ్నేష్, బేన్నీ,సోను పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

- ఎన్ శ్రీనివాస్ వినతిపత్రం

**విశాలభారతి,కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజికవర్గంలో పలు ప్రాంతాల్లో మురుగునీరు ఏరులై పారుతుంటే స్థానిక ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని స్థానిక బీఆర్ఎస్ నేతల టీఎన్ శ్రీనివాస్ ఆవేధన వ్యక్తం చేశారు.నియోజికవర్గంలో రెండో వార్డులో సమస్య తీవ్రంగా ఉందని ఆయన వివరించారు. సమస్యను పరిష్కారం చూపి ప్రజల రాకపోకలకు సహకరించాలని కోరుతు కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్థానిక గన్ బజార్ మస్జిద్ లేన్, చిల్లా గల్లీ లేన్ , రసూల్ పురా వార్డు 2లోని కస్తూర్బా స్కూల్ లేన్ లో రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లుతుందని లిఖిత పూర్వకంగా ఇచ్చారు.రసూల్ పుర అంటే బస్తీ అన్న విషయం అందరికి తెలిసిందే కానీ ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని వివరించారు.

# బాలాజీ నాయక్ ని పరామర్శించిన రవీంద్ర కుమార్

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండల బాలాజీ తండాకు చెందిన బాలాజీ నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. హైదరాబాద్ సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలాజీ నాయక్ ని శుక్రవారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్ ఉన్నారు.



# కంకణాల దశరథమ్మ మృతి బాధాకరం

**చింతపల్లి, విశాల భారతి** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి మాతృమూర్తి కంకణాల దశరథమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి గ్రామంలో దశరథమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దశరథమ్మ అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కుంభం శ్రీశైలం గౌడ్, చింతపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరుల పాల్గొన్నారు.



# రహదారుల విస్తరణ ఫ్రీ లెఫ్ట్‌లను ప్రాధాన్యతగా చేపట్టాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా వాహనాలు ముందుకు సాగిపోయేలా ఆయా విభాగాలు సమన్వయంతో చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అందులో భాగంగా జోన్ పరిధిలోని యశోద హాస్పిటల్ రోడ్డు విస్తరణ పనులను త్వరితిగతిన పూర్తి చేయడం కోసం శుక్రవారం జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ జోయెల్ డేవిడ్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ లతో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విబాగాల అధికారులతో కలిసి పర్యటించారు.వారి వెంట అధికారులు డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్రవంతి, అలాగే ఏఈ ప్రశాంత్ మిగతా సిబ్బందితో కలిసి పర్యటించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎమ్మెల్యే 'గూడెం' మనసు గొప్పది

- దివ్యాంగుడు సాయం కోరితే..సొంత నిధులతో ఆటో కొనిచ్చిండు
- మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి






**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మనసు గొప్పది..ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాడాయన. ఓ దివ్యాంగుడు సాయం కోరితే.. స్పందించి.. సొంత నిధులతో ఆటో కొనిచ్చి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయి వెన్నుపూస గాయంతో ఉపాధి లేక..తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుడికి అండగా నిలిచారు. సొంత నిధులతో ఆటో అందించి తన ఉదారతను చాటుకున్నారు. గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తన కుటుంబ సభ్యులను సైతం కోల్పోయాడు. తల్లితో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదంలో వెన్నుపూసకు గాయం కావడంతో ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. స్వయం ఉపాధి కల్పించాలని ఇటీవల ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేయగా.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 3 లక్షల రూపాయలు సొంత నిధులు వెచ్చించి ఆటో కొనుగోలు చేశారు. ఈ మేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా విష్ణువర్ధన్ రెడ్డికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. గతంలో దేశంలోని మొట్టమొదటిసారిగా నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల కోసం 400 స్కూటీలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.




# ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

**నాచారం,విశాలభారతి:**నాచారం రాఘవేంద్ర నగర్ కు చెందిన మహమ్మద్ కాజా నిరుపేద కుటుంబానికి చెందినవాడు కనీసం సొంత ఇల్లు కూడా లేని నిరుపేద మహమ్మద్ ఓమర్ ఫరూక్ ను ప్రైవేటు స్కూల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ లో చదివించాడు.ఇంటర్లో 956 మార్కులు సాధించి గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. అనంతరం టీఎంరాజైసి బార్కాస్ లో నీట్ కోచింగ్ తీసుకొని ప్రతిష్టాత్మకమైన నీట్ ఎంట్రన్స్ లో స్టేట్ ర్యాంక్ 1583 సాధించాడు వారి ఆర్థిక పరిస్థితులు డాక్టర్ అయ్యేందుకు మళ్ళీ అడ్డుపడ్డాయి అలాంటి సమయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని నిరుపేద వైద్య విద్యార్థులకు అండగా ఉంటూ వారికి ఐదు సంవత్సరాల కాలేజీ ఫీజులు కడుతున్న విషయం తెలిసి గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేకర్ కలిసి ఎమ్మెల్యే కలవడం జరిగింది.విద్యార్థితో మాట్లాడిన ఎమ్మెల్యే ఓవర్ ఫరుక్ కు ఐదు సంవత్సరాల కాలేజీ ఫీజులు కడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఎంబిబిఎస్ అయ్యాక ఎండి కొరకు కూడా సహకరిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ బారాస మహిళ నాయకురాలు అజ్మీర తదితరులు పాల్గొన్నారు



# 150వ డివిజన్ లో కన్నుల పండగా నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు, డాండియా ఆటులు,మహిళ సందడి

**విశాలభారతి,కంటోన్మెంట్:**దేవీ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండగా ప్రారంభమయ్యాయి. స్థానిక వెస్ట్ మారేడ్పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది ఉత్సావల్లో భాగంగా అమ్మవారిని కలకత్తా నుండి తీసుకువచ్చినట్లు స్థానిక కార్పోరేటర్ కొంతం దీపిక స్పష్టం చేశారు.తొలిరోజు పూజ ప్రారంభోత్సవం భాగంగా అనవాయితీగా వస్తున్న సాంప్రదాయ విధానంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో పంచలోహ విగ్రహాల పక్కన అమ్మవారికి చోటు కల్పించారు. అనంతరం మేల తాళాలతో ఊరేగింపుతో అమ్మవారి మట్టి విగ్రహంకు తోడుగా పంచలోహ విగ్రహాలను సైతం తీసుకువచ్చి పూజలు నిర్వహించారు.తొమ్మిది రోజుల తర్వాత పంచలోహ విగ్రహాను తిరిగి ఉజ్జయిని మహంకాళి దేవాలయంకు తరలిస్తామన్నారు.ఇది ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని వివరించారు.తాను డబుల్ బెడ్ రూమ్ మహిళలతో కలిసి దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజ చేసని భక్తులు దీవెనలు పొందరాని తెలిపారు.తొమ్మిరోజులు పూజులు నిర్వహించిన అనంతరం అమ్మవారిని సాగర హారంలో నిమ్మజ్జనం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహాక సభ్యులు రాజగోపాల్, మధుసూదన్ ,సంజయ్ ,సాయి ,మహేందర్, వెంకటేష్ ,రఘునాథ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**విశాలభారతి,కంటోన్మెంట్:**దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. దేశ ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దృష్టి పెట్టారు. స్థానిక పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. దీనితో ప్రజలు బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొంటున్నారని స్థానిక కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. కంటోన్మెంట్ నియోజికవర్గం,150 డివిజన్ పరిధిలోని స్టేషన్ రోడ్డు గురుద్వారా వద్ద , బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్కరమం చెపట్టారు. ఈ కార్యక్రమానికి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, సికింద్రాబాద్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిట్ల నాగేష్ , నగర కార్యవర్గ సభ్యులు జితేందర్ , డివిజన్ జనరల్ సెక్రెటరీ సుభాష్ , నరేష్, నరేందర్, ప్రశాంత్ , సుభాష్ , శ్రవణ్, వెంకట చారి , వీరయ్య, సురేష్ , సీనియర్ నాయకులు అంజన్న, యుద్ధువీదు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ కోసం వాచ్ మెన్ రూమ్‌ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

**కాప్రా,విశాలభారతి:**మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ వెంకటేశ్వర నగర్ షిరిడి సాయిబాబా ఆలయ సముదాయంలో ఉన్న కనకదుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఫేస్1 గ్రౌండ్ లో కమ్యూనిటీ హాల్ కోసం నూతనంగా నిర్మించిన వాచ్ మెన్ రూమ్ ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని అవన్నీ మన కళ్ళ ముందే కనపడుతున్నాయని ఇక ముందు కూడా అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేటి పాండు ప్రతాప రెడ్డి ప్రసాద్, సికిందర్ రెడ్డి దేవేందర్ మరియు షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు కార్యవర్గం, సంక్షేమ సంఘం కార్యవర్గం, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, పూస రమేష్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలతో పార్టీ నిర్మాణానికి కృషి

- సీపీఎం రాజీవ్ గృహకల్ప శాఖ మహాసభ
- నూతన కార్యదర్శిగా పల్లె కృష్ణ ఎన్నిక

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సీపీఎం శాఖ మహాసభ ఉత్సాహపూరితంగా సాగింది. మొదటగా పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు, ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన సీపీఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ మాట్లాడుతూ సీపీఎం మహాసభలు ప్రతి మూడేళ్లకోసారి నిర్వహిస్తామన్నారు. ఈ మూడేళ్ల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలు ఇతర కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశిస్తామన్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గృహకల్ప పరిధిలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పించన్ల సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. గృహకల్పలో పేద పిల్లలున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బస్సు సౌకర్యం, అంగన్వాడి కేంద్రం, బస్తి దావఖాన వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్రైనేజీ, విద్యుత్, త్రాగునీరు వంటి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.సత్యానారాయణ, ఎం.జె.ప్రకాష్‌కరత్, కుంచం వెంకటకృష్ణ, ఎ.మాధవరెడ్డి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

**రాజీవ్ గృహకల్ప సిపిఎం పార్టీ నూతన శాఖ ఎన్నిక**

సీపీఎం నూతన కార్యదర్శిగా పల్లె కృష్ణ, కమిటీ సభ్యులుగా నాగయ్య, పిల్లి వెంకటేష్, శ్రీను నాయక్, శివప్రసాద్, భాస్కర్, లక్ పతి, సుధాకర్, నరహరి, సైదులు, నరసింహ, కాశీం, నవీన్ తదితరులు ఎన్నికయ్యారు.



# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు,విశాలభారతి:**సద్దుల బతుకమ్మ పర్వదినం పురస్కరించుకొని..ఈ నెల 10వ తేదిన పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై నిర్వహించబోయే బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ప్రధానంగా బతుకమ్మ ఘాట్ వద్ద మహిళల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ గాయని గాయకులచే సంగీత విభావరి నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి సంప్రదాయలకు పెద్దపీఠ

- ప్రిన్సిపాల్ ప్రో.చంద్రశేఖర్
- ఓయూ ఇంజినీరింగ్ కళాశాల లో బతుకమ్మ సంబరాలు..

**సికింద్రాబాద్, విశాలభారతి:**ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ ,విద్యార్థుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ ప్రో.పైడిమర్రి.చంద్రశేఖర్ మాట్లాడుతూ. విద్యార్థులకు రాష్ట్ర సాంస్కృతి ,సంప్రదాయలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా ,సాంస్కృతి క్రీడలకు, పరిశోధనకు పెద్దపీఠం వేస్తామని చెప్పారు. పలువురు విద్యార్థులు, ప్రొపెసర్స్ , ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యుల తో కలిసి బతుకమ్మ సంబరాలు చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

# సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన మేయర్ అజయ్ యాదవ్

**బోడుప్పల్,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ లో కమలా నగర్ మరియు రాయల్ మేడోస్ లో నూతన సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి , స్థానిక కార్పొరేటర్ కిరణ్ రెడ్డి , దానగళ్ల యాదగిరి గారు కొత్త కిషోర్ గౌడ్ . మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# ఓయూలో ఎన్ఎస్ఎస్ ప్రీ ఆర్డీ ఎంపిక

- ప్రో.సవిన్ సౌదా

**సికింద్రాబాద్ ,విశాలభారతి :**వెస్ట్ జోన్ ఎన్ ఎస్ ఎస్ ప్రీ ఆర్డీ ఎంపికలు శుక్రవారం ఉదయం 9:00 గం, నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఎ గ్రౌండ్స్‌లో జరిగాయి. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 50 మంది వాలంటీర్లు, ప్రొఫెసర్ జైశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి 9 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రిజిస్ట్రేషన్ల అనంతరం ఓయూ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రో.సవిన్ సౌదా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు.హైదరాబాద్‌లోని ప్రాంతీయ డైరెక్టరేట్ లోని యువజన అధికారి సైదా నాయక్ ఎంపిక మార్గదర్శకాల గురించి వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. మొదటి రౌండ్‌లో ఎత్తును తనిఖీ చేశారు. రన్నింగ్ మరియు పరేడ్ ప్రాక్టీస్ చేశారు. చివరి రౌండ్ సాంస్కృతిక మరియు ఇంటర్వ్యూ తెలంగాణ ప్రభుత్వ సచివాలయం రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ నుండి నరసింహులు గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు. కళాశాలలు అపర్ణా రాజాన్స్, సెయింట్ జోసెఫ్ డిగ్రీ & పీజీ కళాశాల, డాక్టర్ శోభా రాణి, ప్రగతి మహావిద్యాలయం, డాక్టర్ రాధా రాణి, MJPTBCWRDC వార్గల్, డాక్టర్ జగన్, మల్కాజిగిరి, డాక్టర్ జజ్జీశ్వర, తారా ప్రభుత్వ కళాశాల, డాక్టర్ భాస్కర్ రెడ్డి, గజ్వేల్, డాక్టర్ వెంకటేశ్వరులు, నిజాం కళాశాల, బి. శ్రీధర్, అంబేద్కర్ కళాశాల మరియు డాక్టర్ ఎ. మీనా, P.JTAU ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. చివరగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మొత్తం ఆరుగురు వాలంటీర్లు, 3 గర్ల్స్ , మరియు 3 బోయెస్ , ప్రొఫెసర్ జైశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, రాజేంద్రనగర్, తెలంగాణా నుండి ఇద్దరు, 1 గర్ల్ 1 బాయ్ ప్రీ ఆర్డీ పరేడ్ క్యాంప్‌కు ఎంపికయ్యారు.



# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

**ఎల్బీనగర్ విశాలభారతి:**ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహనీయులకు, మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరులకు ఘనంగా ఘన నివాళి అర్పించారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అశువులు బాసిన మాదిగ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ మాదిగ అమర వీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ, సూప్రీం కోర్టు తీర్పు రాష్ట్రాల వారిగా చేసుకోవచ్చని అదేవిదంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ పై తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు.మాదిగ అమర వీరుల త్యాగం, దండోరా ఉద్యమ కారుల పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యమంలో పవన్ సాయి హాస్పిటల్ ఎండి శ్రీనివాస్ గౌడ్ ఎండి,మల్లికార్జున్,చమకూర రాజు , కె.వి గౌడ్ సోషల్ జస్టిస్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు,భిక్షపతి ,నల్ల లక్ష్మణ్ ముత్యాల విష్ణు,ఆనంద్ ,యేసుఫ్ నక్క వెంకటేష్ జిల్లా ముత్యాలు, బోయ ప్రవీణ్, ఎర్ర అశోక్, తదితరులు పాల్గొన్నారు



# ఉప్పల్ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం,విశాలభారతి:**ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాచారం బాబా నగర్ దుర్గానగర్ లో 17 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,వాటర్ వర్క్ ఏఈ వేణు గోపాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దయాకర్ రెడ్డి, ప్రవీణ్, మహేందర్ ఉస్మాన్ శ్రీశైలం విగ్నేష్‌రామాంజి రహీంమూర్తి, గౌసు తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా మొదలైన దళపతి 69

విజయ్ సినిమా కెరీర్‌లో ఆఖరి చిత్రం దళపతి 69ని అత్యంత వైభవంగా ప్రారంభించింది కేవీయన్ ప్రొడక్షన్స్. పూజా కార్యక్రమాలతో భారీ సినిమాకు కొబ్బరికాయ కొట్టేశారు. నవరాత్రుల్లో రెండో రోజున ఈ సినిమా పూజా కార్యక్రమాలతో మొదలు కావడం ఆనందంగా ఉందంటున్నారు మేకర్స్. సినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల సమక్షంలో ఆత్మీయంగా జరిగింది దళపతి 69 మూవీ పూజ. శనివారం నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. దళపతి కెరీర్‌లో హిస్టారిక్ ప్రాజెక్ట్ ఇది. సిల్వర్‌స్క్రీన్ మీద ఆయన చివరిసారిగా కనిపించనున్న చిత్రం ఇదే. దళపతి ఫ్యాన్స్ కి ఇదొక ఎమోషనల్ ప్రాజెక్ట్. విజయ్ సరసన ఈ చిత్రంలో పూజా హెగ్డే నాయికగా నటిస్తున్నారు. బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపిస్తారు. గౌతమ్ వాసుదేవ మీనన్, నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్ట్రెస్ ప్రియమణి, వెటరన్ యాక్టర్ ప్రకాష్ రాజ్, రెయిజింగ్ స్టార్ మమిత బైజు ప్రధాన పాత్రల్లో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కేవీయన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా వెండితెరమీద విలక్షణమైన నటనతో బాక్సాఫీస్‌ని షేక్ చేస్తున్న విజయ్ కెరీర్‌లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న సినిమా ఇది. అనిరుద్ సంగీతం అందిస్తున్నారు. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తారు. ప్రదీప్ ఇ రాఘవ్ ఈ సినిమాకు ఎడిటింగ్ విభాగాన్ని హ్యాండిల్ చేస్తున్నారు. అనల్ అరసు యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. సెల్వ కుమార్ ఆర్ట్ డైరక్టర్‌గా పనిచేస్తున్నారు. పల్లవి సింగ్ కాస్ట్యూమ్స్ విభాగాన్ని హ్యాండిల్ చేస్తున్నారు. 'ధీరన్ అదిగారమ్ ఒండ్రు', 'మాస్టర్' సినిమాలకు పనిచేసిన సత్యన్ సూర్యన్.. దళపతి 69 ని మరో రేంజ్‌లో చూపిస్తారనే కాన్ఫిడెన్స్ ఆల్రెడీ ప్రేక్షకుల్లో క్రియేట్ అయింది. ప్యాన్ ఇండియా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. తమిళ్, తెలుగు, హిందీలో 2025 అక్టోబర్‌లో విడుదల కానుంది ఈ సినిమా. విజయ్ లెగసీని దృష్టిలో పెట్టుకుని, ఆయన నటిస్తున్న చివరి సినిమాను అత్యంత భారీగా, తరాలు గుర్తుపెట్టుకునేలా తెరకెక్కించే పనిలో ఉన్నారు మేకర్స్.

## 7న "క" నుంచి 'మాస్ జాతర' సాంగ్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. "క"సినిమా నుంచి 'మాస్ జాతర ' సాంగ్ ను ఈ నెల 7వ తేదీన విడుదల చేయబోతున్నారు. రేపు ఉదయం 10.05 ఈ సాంగ్ ప్రోమో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సామ్ సీఎస్ మ్యూజిక్ అందించిన "క" సినిమా నుంచి 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' సాంగ్ ఇప్పటికే రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. 'మాస్ జాతర' సాంగ్ మీద కూడా మ్యూజిక్ లవర్స్ లో మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. "క"సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు.



## "మిస్టర్ ఇడియట్" లిరికల్ సాంగ్

మాస్ మహరాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా "మిస్టర్ ఇడియట్". ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ ఎల్‌ఎల్‌పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ "మిస్టర్ ఇడియట్" సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన "మిస్టర్ ఇడియట్" ట్రైలర్ డిజిటల్ వ్యూస్ లో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ రోజు "మిస్టర్ ఇడియట్" సినిమా నుంచి 'కాంతార కాంతార..' లిరికల్ సాంగ్ ను యంగ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. పాట చాలా ఎనర్జిటిక్ గా ఉందన్న ఆయన మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ తెలియజేశారు.

## శ్వాగ్ ని ఇంత గొప్పగా రిసీవ్ చేసుకుంటున్న ఆడియన్స్ కు థాంక్ యూ: హీరో శ్రీవిష్ణు



కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి లేటెస్ట్ కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రీతూ వర్మ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో పోషించారు. శుక్రవారం (అక్టోబర్ 4) ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, విమర్శకులు ప్రశంసలు అందుకొని కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ...'శ్వాగ్'కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా లేడీస్, ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి విపరీతమైన అప్రిషియేషన్ వస్తోంది. కథ, పెర్ఫార్మెన్స్, కొత్త కంటెంట్ ను ప్రేక్షకులు చాలా అద్భుతంగా రిసీవ్ చేసుకుంటున్నారు. తెలుగు ప్రేక్షకులు కొత్త కంటెంట్ ఎప్పుడు చేసిన ఆదరిస్తారనే ధైర్యంతో ఈ సినిమా చేయడం జరిగింది. అలాగే రిసీవ్ చేసుకుంటున్నారు. నా క్యారెక్టర్స్, గెటప్స్ కి ఆడియన్స్ నుంచి చాలా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా వుంది. ఫ్యామిలీ ఆడియన్స్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు. మార్నింగ్ నుంచి ఇండస్ట్రీ, మీడియా, ఫ్రెండ్స్, ఫ్యామిలీ నుంచి వచ్చినన్ని కాల్స్ మరే సినిమాకి రాలేదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత విశ్వప్రసాద్ గారికి, డైరెక్టర్ హసిత్, టీం అందరికీ చాలా థాంక్స్. సినిమా తప్పకుండా చూడండి, ఎప్పుడూ చూడని కొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. తెలుగు ప్రేక్షకులందరికీ థాంక్ యూ'అన్నారు. డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ.. సినిమాలో కొత్త విషయాలని హత్తుకునేలా చెప్పాం. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. శ్వాగ్ పెద్ద జర్నీ. బిగినింగ్ నుంచి ఎడింగ్ వరకూ మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాత విశ్వప్రసాద్ గారికి థాంక్ యూ. ఇలాంటి కథని హీరో నమ్మి చేయకపోతే అది ముందుకు వెళ్ళదు. శ్రీ విష్ణుగారి పెర్ఫార్మెన్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. పర్శనల్ గా నా సైడ్ నుంచి శ్రీవిష్ణు గారికి కృతజ్ఞతలు. మీడియా సినిమాని ఎంతగానో సపోర్ట్ చేశారు. ఇదే సపోర్ట్ ఇస్తారాని కోరుకుంటున్నాను' అన్నారు.

## 'విశ్వం' థర్డ్ సింగిల్ వస్తాను వస్తానులే సాంగ్ రిలీజ్



మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్ గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువా', సెకెండ్ సింగిల్ 'మొండి తల్లి పిల్ల నువ్వు' సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మేకర్స్ ఈ రోజు థర్డ్ సింగిల్ వస్తాను వస్తానులే సాంగ్ రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ లవ్లీ రొమాంటిక్ నంబర్ గా ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ గా కంపోజ్ చేశారు. వెంగి రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీని చాలా లవ్లీగా ప్రజెంట్ చేశాయి. కపిల్ కపిలన్ తన గ్రేస్ ఫుల్ వోకల్స్ తో కట్టిపడేశారు. ఈ సాంగ్ లో గోపీచంద్, కావ్యా థాపర్ కెమిస్ట్రీ మెస్మరైజింగా వుంది. ఫారిన్, బీచ్ ల్యాండ్ స్కేప్ లో షూట్ చేసిన ఈ సాంగ్ లో విజువల్స్ అద్భుతంగా వున్నాయి. థియేటర్స్ లో ఈ సాంగ్ ఐఫీస్ట్ లా వుండబోతోంది.



## ఎంత ఊహించుకుని వచ్చినా అంతకు మించి ఉంటుంది

ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మించారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. ఈక్రమంలో శుక్రవారం నాడు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. అర్జున్ సర్జా మాట్లాడుతూ.. 'నాకు రామానాయుడు గారిలో చాలా అనుబంధం ఉంది. ఆయన ఒక సారి ఫోన్ చేసి ఓ మంచి డైరెక్టర్‌ను పరిచయం చేస్తాను రమ్మని పిలిచారు. ఆయనే బి. గోపాల్. ఆయనతో కలిసి ప్రతిధ్వని మూవీని చేశాను. అప్పటికీ ఇప్పటికీ ఆయన అలానే ఉన్నారు. మార్టిన్ గురించి చాలా ఖర్చు పెట్టామని చెప్పాల్సిన పని లేదు. టీజర్, ట్రైలర్, పాటలు చూస్తే అందరికీ తెలుస్తుంది. మా చిత్రం అక్టోబర్ 11న రాబోతోంది. దసరాకి చాలా సినిమాలు వస్తున్నాయి. అన్ని చిత్రాలు చూడండి. మా మూవీని కూడా చూడండి. ధృవ సర్జా ఈ చిత్రానికి చాలా కష్టపడ్డాడు. ఇప్పుడు మళ్లీ కేడీ సినిమా కోసం వెయిట్ తగ్గాడు. నేను పేపర్ మీద కథ రాశాను. కానీ దాన్ని తెరపైకి తీసుకొచ్చేందుకు దర్శక, నిర్మాతలు చాలా కష్టపడ్డారు. ప్రేక్షకుడు ఎంత ఊహించుకుని వచ్చినా.. దాని కంటే ఎక్కువగా ఉంటుంది. చాలా గ్యాప్ తరువాత ఇలాంటి ఓ కమర్షియల్ చిత్రం రాబోతోందని చెప్పగలను. వైభవి అద్భుతంగా నటించారు. టాప్ టెక్నీషియన్లంతా సినిమాకు పని చేశారు. ఆడియెన్స్ మా సినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



## 2025 క్రిస్మస్‌కి ఆలియాభట్, శార్వరి ...ఆల్ఫా

యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆలియాభట్ టైటిల్ పాత్రలో కనిపిస్తారు. ఆమెతో పాటు శార్వరి సినిమాలో కీ రోల్ చేస్తున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ హోమ్ గ్రోన్ టాలెంట్‌గా పేరు తెచ్చుకున్నారు శార్వరి. ఆల్ఫాలో ఆలియా, శార్వరి ఇద్దరూ సూపర్ ఏజెంట్స్ గా నటిస్తున్నారు. పక్కా స్పై వర్స్ లో రూపొందుతోంది ఆల్ఫా. శివ్ రావెల్ దర్శకత్వ ప్రతిభకు ఈ సినిమా అద్దం పడుతుందంటున్నారు మేకర్స్. ఆల్ఫా వచ్చే ఏడాది క్రిస్మస్‌కి పక్కా హాలిడే ట్రీట్ అని అంటున్నారు మేకర్స్. ఈ సినిమాను అత్యంత భారీ చిత్రంగా తెరకెక్కించడానికి అన్ని విధాలా ఆదిత్య చోప్రా కృషి చేస్తున్నారు. బిగ్ స్క్రీన్ స్పెక్టకిల్ అనే పదానికి సిసలైన అర్థం ఎలా ఉంటుందో చూపించనుందీ సినిమా. స్టన్నింగ్ విజువల్స్, అడ్రినలిన్ పంపింగ్ సీక్వెన్సులు, ఇంటెన్స్ యాక్షన్స్, అన్ ఎక్స్ పెక్టెడ్ ట్విస్టులతో అద్భుతంగా రూపొందుతోంది ఆల్ఫా.

### జీ5లో రికార్డులు బద్ధలు కొడుతున్న
## డీమాంటే కాలనీ 2



నేషనల్, అక్టోబర్xx, 2024: స్ట్రీమింగ్ వరల్డ్ ని దున్నేస్తోంది డీమాంటే కాలనీ2. 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ మినిట్స్ తో జీ 5లో హిస్టరీ క్రియేట్ చేస్తోంది డీమాంటే కాలనీ 2. దాదాపు దశాబ్దం క్రితం విడుదలైన డీమాంటే కాలనీ అద్భుతమైన విజయం సాధించింది. హారర్ కామెడీ విభాగంలో సరికొత్త ఒరవడికి తెరదీసింది. ఓ వైపు భయపెడుతూనే, నవ్వులు కురిపించి, ఈ జోనర్‌కి ప్రత్యేకమైన ప్రేక్షకులను క్రియేట్ చేసింది. అజయ్ జ్ఞానముత్తు తెరకెక్కించిన ఈ సినిమాలో అరుళ్‌నిధి, ప్రియా భవానీ శంకర్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిందో, సరిగ్గా అక్కడి నుంచే రెండో భాగాన్ని స్టార్ట్ చేశారు మేకర్స్. ప్రస్తుతం జీ5లో ప్రదర్శితమవుతోంది డీమాంటే కాలనీ2. సాహసాలను ఇష్టపడే నలుగురు స్నేహితులు - శ్రీనివాసన్, విమల్, రాఘవన్, సాజిత్.. థ్రిల్‌ని ఇష్టపడే ఈ నలుగురూ డీమాంటే కాలనీలోని ఓ మేన్షన్‌కి వెళ్తారు. 19వ శతాబ్దంలో ధనికుడైన పోర్చుగీస్ బిజినెస్‌మేన్ జాన్ డీమాంటేకి చెందిన మేన్షన్ అది. అయితే అక్కడ పారానార్మల్ యాక్టివిటీస్ ఉంటాయి. ఎందరి శాపాలకో గురయి ఉంటుంది. దాని వల్ల పలు రకాల ఇబ్బందులకు గురయి ఉంటాడు అతను. అలాంటి వ్యక్తికి చెందిన మేన్షన్‌కి వెళ్లిన నలుగురికి ఏమయింది? అక్కడ ఇరుక్కున్న ఆ నలుగురికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? వాటి నుంచి వాళ్లు ఎలా బయటపడ్డారు? అనే కథాంశంతో తెరకెక్కింది. డీమాంటే కాలనీ2కి వస్తున్న అద్భుతమైన స్పందనకు ఆనందం వ్యక్తం చేశారు డైరెక్టర్ అజయ్ జ్ఞానముత్తు. ఆయన మాట్లాడుతూ " జీ5లో డీమాంటే కాలనీ2 వరల్డ్ డిజిటల్ ప్రీమియర్‌కి వచ్చిన స్పందన చూసి నేను ఆశ్చర్యపోయాను. 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ గురించి వినగానే చాలా ఆనందంగా అనిపించింది. ఈ హారర్ కామెడీ జీ 5లో అద్భుతంగా మెప్పిస్తోంది. అరుళ్‌నిధి, ప్రియా భవానీ శంకర్ నటన గురించి తప్పక ప్రస్తావించాలి. ఇలాంటి జానర్‌కి ఇంత మంది అభిమానులుండటం చాలా గొప్ప విషయం. ఇది జస్ట్ బిగినింగ్ మాత్రమే. ఇక్కడి నుంచి ఎంతెంత దూరం ప్రయాణిస్తామో మాటల్లో చెప్పలేం" అని అన్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.